# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 8 | మార్చి | 2025 | పేజీలు: 5


## నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్య

### కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా 2016 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన పోతరాజు సాయి చైతన్య ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాయి చైతన్య ప్రస్తుతం హైదరాబాద్ లో నార్కోటిక్స్ బ్యూరో డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా గత ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న నిజామాబాద్ కు బదిలీ చేశారు. గత అక్టోబర్ 23 వ తేదీన గత సిపి కల్మేశ్వర్ బదిలీ కాగా అప్పటినుండి సింధు శర్మ నిజామాబాద్ ఇంచార్జ్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐపీఎస్ బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కామారెడ్డి ఎస్పీ, నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సింధు శర్మను ఇంటిలిజెన్స్ విభాగం కు బదిలీ చేశారు. కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.



## జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు ఎంతో మేలు

### జన ఔషధి కేంద్రాల గురించి తగు ప్రచారం చేయండి డాక్టర్లను కోరిన ఎంపీ అర్వింద్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జన ఔషధి కేంద్రాల ద్వారా పేదలకు అతి తక్కువ ధరలకు మందులు అందుతున్నాయని , దీని ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. 7వ జన ఔషధీ దివస్ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ నగరంలోని నాందేవ్ వాడలో గల జన ఔషధీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు అది తక్కువ ధరల్లో మందులు అందిస్తున్న ప్రధాని మోడీకి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అనంతరం ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ జన ఔషధీ కేంద్రాల ద్వారా అతి తక్కువ ధరలో లభిస్తున్న మందుల గురించి డాక్టర్లందరూ విరివిగా ప్రచారం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలో నాలుగు జన ఔషధి కేంద్రాలు నడుపుతున్న నిర్వాహకుడు రితేష్ ని అభినందించారు. జిల్లాలో మరిన్ని జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు తగిన సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు వడ్డి మోహన్ రెడ్డి, నాగోల్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇప్పకాయల కిషోర్ , నిచ్చెంగ్ కృష్ణ, బస్సాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజంలో మహిళలు రాణించడం హర్షణీయం



### వృత్తిలో రాణిస్తూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ పాటించాలి

**జిల్లా వైద్య శాఖ అధికారిని రాజశ్రీ**

నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, జర్నలిజంలో కూడా తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారని జిల్లా వైద్యశాఖ అధికారిని రాజశ్రీ అన్నారు. నిజామాబాద్ నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో మహిళలు, పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో వివిధ రూపాలలో పనిచేస్తూ దూసుకుపోతున్నారన్నారు. జర్నలిజం వృత్తిలో కూడా మహిళలు విశేషంగా రాణిస్తూ ప్రభుత్వాలకు,ప్రజలకు మధ్య వారధిగా నవ సమాజ స్థాపనకు పాటుపడుతున్నారు. వృత్తితో పాటు ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సక్రమంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత మాట్లాడుతూ, మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీలత అన్నారు. మహిళల పాత్ర లేనిదే సమాజ మనుగడ ముందుకు సాగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ..మిగతా 2లో

## మహిళలు స్వయంశక్తి సాధించాలి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: ప్రతి మహిళా అఘాయిత్యాలకు లోనుకాకుండా స్వయంశక్తి సాధించాలని, హింసకు గురైనప్పుడు గృహహింస చట్టం ద్వారా మహిళలకు కావాల్సిన రక్షణ, మనోవృత్తి పొందవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పద్మావతి అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురోగతి వైపు బాటలు వేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్సపల్లి లోని కురుమ సంఘం భవన్ లో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పద్మావతి గారు మాట్లాడుతూ మహిళలు పిండ దశ నుంచే దాడులు ఎదుర్కొంటున్నారని, మహిళలపై అఘాయిత్యాలు అరికట్టాలంటే ప్రతి మహిళా విధ్యావంతురాలై ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగివుండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మహిళలకు సంబంధించిన చట్టాల గురించి (పోక్సో యాక్ట్, భరణం, విడాకులు, గృహహింస చట్టం, వరకట్నం)కు సంబంధించిన పలు చట్టాలపై విద్యార్థినులకు





## మహిళలు స్వయంశక్తి సాధించాలి

మొదటి పేజీ తరువాయి...

వివరించారు. స్త్రీలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు ఉందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా ఉద్యోగులకు సత్కారం చేశారు. ఎన్నో త్యాగాలతో, ఎన్నో పోరాటాలతో మహిళలు సాధించుకున్న అనేక హక్కులపై నేడు ప్రపంచ వ్యాప్తంగా దాడి జరుగుతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ లు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ దాడులను తిప్పికొట్టేందుకు మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్లైందన్నారు. దాడులు, అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. చట్టాలు ఎన్ని తీసుకొచ్చినా పటిష్టంగా అమలు కావడం లేదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మనముందున్న ఏకైక మార్గమన్నారు. ఆ దిశగా మహిళల్లో చైతన్యం, విజ్ఞానం పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు. ఐద్వా జిల్లా సుజాత అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, అర్సపల్లి 15 వ డివిజన్ కార్పొరేటర్ ముంచుకురు లావణ్య నవీన్, విడిసి అధ్యక్షులు తూట్కూర్ నర్సయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శిర్ప లింగం, డాక్టర్ షాబుద్దీన్, మహిళలు పాల్గొన్నారు.




## జర్నలిజంలో మహిళలు రాణించడం హర్షనీయం

మొదటి పేజీ తరువాయి...

ప్రధాన కార్యదర్శి బైర శేఖర్, బిజెపి ఫ్లోర్ రీడర్ స్రవంతి రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి సందీప్, జాయింట్ సెక్రెటరీ మనోజ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు , మహిళా జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

### మొదటి దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు
### సర్జికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ సోమ శ్రీకాంత్




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని దానిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని చివరి దశలో గనుక గుర్తించినట్లయితే సర్జరీల ద్వారా నయం చేయవచ్చని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ ఆంకాలజిస్ట్ సర్జికల్ డాక్టర్ సోమ శ్రీకాంత్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్స్ అనుబంధ సంస్థ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదాహరణగా జిల్లా కేంద్రానికి చెందిన 55 సంవత్సరాల ఒక వ్యక్తిని తాను హైదరాబాదులో మౌత్ క్యాన్సర్ తో బాధపడుతూ తన వద్దకు వచ్చారని ఆయన తంబాకు అధికంగా తినేవాడని దీనితో ఆయన నోటిలో పుల్లు ఏర్పడ్డాయని డాక్టర్ కు చూయించకుండా నిర్లక్ష్యం చేయడంతో క్యాన్సర్ కు దారితీసిందని చివరి దశలో తనను సంప్రదించినప్పుడు ఎడమవైపు దవడను పూర్తిగా తొలగించి ప్లాస్టిక్ సర్జరీ చేసి ఛాతి భాగం నుండి కండరాలను తొలగించి ముఖం పైన అతికించడంతో సంవత్సర కాలంగా చికిత్స పొందుతున్నాడని చివరి దశలో ఉండడం వలన అట్టి క్యాన్సర్ కణాలు పూర్తిగా చనిపోకపోవడంతో కీమోతెరపి చేయడం జరిగిందని సదరు రోగిని చూపించారు అనంతరం క్యాన్సర్ వ్యాధి బారిన పడ్డవారు భయపడవద్దని ప్రారంభ దశలోని డాక్టర్ను సంప్రదించినట్లయితే అధునాతన పరికరాలతో క్యాన్సర్ చికిత్సను నయం చేయవచ్చని తెలిపారు. రోగికి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చికిత్స అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి అనుబంధ సంస్థ మేనేజరు నర్సింహా రెడ్డి, శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘం దౌర్జన్యం

### రాత్రికి రాత్రే ఇంటి ప్రహరి కుల్చివేత
### పోలీసులకు పిర్యాదు చేస్తే కుల బహిష్కరణ పేరిట బెదిరంపులు
### రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** తాము కొనుగోలు చేసిన భూమిలో ఇల్లు కట్టుకుంటే తమపై కుల సంఘం దౌర్జన్యంకు పాల్పడిందని, రాత్రికి రాత్రే ఇంటి ప్రహరీ కుల్చీవేశారని... ప్రశ్నిస్తే కుల బహిష్కరణ చేస్తామని బె దిరించారని భాదితులు వాపోయారు. నిజామాబాద్ రూరల్ మండలం ధర్మారం ( ఎం) గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నిర్మల శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు.నిజామాబాద్ రూరల్ మండలంలోని ధర్మారం (ఎం ) గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నిర్మల సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే కుల సంఘానికి చెందిన కొంతమంది ఈ ఇల్లు ప్రహరీ గోడ మా స్థలంలోకి వచ్చిందని చెప్పడంతో ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఇంటి స్థలాన్ని పరిశీలించి ప్రహరీ గోడ కొంత భాగం సంఘానికి సంబంధించిన స్థలంలోకి వచ్చిందని,ఆ భాగాన్ని తొలగించాలని సూచించగా,ఆ విషయాన్ని ఒప్పుకొని అంగీకరించామని తెలిపారు. కానీ సంఘానికి చెందిన కొంతమంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ఎమ్మార్వో సూచించిన స్థలంతో పాటు ఇంటి ప్రహరి గోడను కూల్చివేయడం జరిగిందన్నారు. అడ్డు వెళ్లిన మమ్మల్లి మహిళలని కూడా చూడకుండా బూతులు తిడుతూ, నా కుమారుడిపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయంలో పోలీస్ అధికారులకు పిర్యాదు చేస్తే కుల బహిష్కరణ చేస్తామని బెదిరంపులకు పాల్పడ్డారని వాపోయారు. ఈ విషయంలో డయల్ 100 కు పిర్యాదు చేసిన శుక్రవారం ఉదయం వచ్చి పరిశీలిస్తామని చెప్పారన్నారు. రాత్రి రూరల్ పోలీస్ స్టేషన్ లో లీఖిత పూర్వకంగా పిర్యాదు చేసేందుకు వేళ్లగా స్పంధించలేదని. శుక్రవారం ఉదయం రూరల్ ఎస్సై అందుబాటులో లేకపోవడంతో పోలీసు స్టేషన్ లో అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.మా ఇంటి చుట్టు రాత్రులు కొంత మంది తిరుగుతూ బెదిరిస్తున్నారని,మాకు,మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని జిల్లా అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు. ఆమె వెంట శారద,లీల ఉన్నారు.

# మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం


### 652 విద్యార్థులు గైర్హాజరు
### ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. 652 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,649 మంది విద్యార్థులకు గాను17,997 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 96.5 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు.ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం డిప్యూటీ సెక్రటరీ లు యదగిరి, ఖాదర్ షరీఫ్ లు ధర్పల్లి లో రెండు పరీక్ష కేంద్రాలు, భీంగల్ లోని రెండు పరీక్ష కేంద్రాలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి సమీక్షించారు. నిజామాబాద్ పట్టణంలోని ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ లో ప్రశ్న పత్రాల నిక్షిప్తం చేసిన విధానం పరిశీలించి కస్టోడియన్ ప్రశ్న పత్రాల పంపిణీ ని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ పరిశీలించారు.జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు.. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని కంటేశ్వర్ ఎస్సార్ జూనియర్ కళాశాలలు ఏ, బి కేంద్రాలను, దాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిబపూలే జూనియర్ కళాశాల, మక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందిపేట్ లోని మోడల్ జూనియర్ కళాశాల, ఐలాపూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల, సిఎస్ఐ జూనియర్ కళాశాల, నిర్మల హృదయ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లను తనిఖీ చేసి సమీక్షించారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 21 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

# ఏటీఎం వద్ద డబ్బుల బ్యాగ్ లాక్కెళ్లే యత్నం

### నెల్లూరు స్వామి పోలీసు దుస్తులు వేసుకుని నకిలీ డీఎస్పీగా చలామణి కావడం గతంలో సంచలనం సృష్టించింది





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** ఏటీఎం హెచ్.డి.ఎఫ్.సి ఏటీఎం వద్ద రూ.లక్ష డ్రా చేసుకుని బ్యాగులో పెట్టుకుని వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి బ్యాగ్ లాక్కుని పారిపోయే యత్నం చేసిన ఘటన కామారెడ్డి పట్టణంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.బాధితుడు 100 కు కాల్ చేయగా పోలీసులు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.అతడు గతంలో నకిలీ డీఎస్పీగా చలామణి అయిన నెల్లూరు స్వామిగా గుర్తించారు.బాధితుడు,స్థానికుల కథనం ప్రకారం..ఏసీటీ ఫైబర్ నెట్ ఉద్యోగి బాలకృష్ణ గురువారం రాత్రి మున్సిపల్ వద్ద గల హెచ్డీఎఫ్సీ ఏటీఎంలో రూ.లక్ష డ్రా చేసుకుని బ్యాగులో పెట్టుకుని బైకుపై వెళుతుండగా..అప్పటికే అక్కడ ఉన్న ఓ వ్యక్తి బ్యాగు లాక్కుని వెళ్లే ప్రయత్నం చేశాడు.దీంతో ఇరువురి మధ్య తోపులాట చోటుచేసుకుంది.చివరికి నిందితుడిని పట్టుకున్న బాలకృష్ణ వెంటనే డయల్ 100కు డయల్ చేసి ఫిర్యాదు చేశాడు.బీబీపేట మండలం తుజాల్పూర్ గ్రామానికి చెందిన నెల్లూరు స్వామి పోలీసు దుస్తులు వేసుకుని నకిలీ డీఎస్పీగా చలామణి కావడం గతంలో సంచలనం సృష్టించింది.దాదాపు ఐదేళ్ల తర్వాత అదే వ్యక్తి తిరిగి ఇలా కనిపించడం హాట్ టాపిక్ గా మారింది.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరచడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మార్చి 8 స అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొట్టమొదట మార్చి 8, 1977 స అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఐడిఓసి హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరు కావడం జరిగింది ఈ మహిళా దినోత్సవ థీమ్ స్త్రీ యొక్క పురోగతి గురించి, మహిళలు ఇంట్లో, బయట కూడా అన్ని రంగాల్లో ముందున్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విద్యార్థులకు, జిల్లాస్థాయి డిగ్రీ ప్రథమ స్థాయి సాధించిన విద్యార్థులకు, కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలకి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వివిధ శాఖలు డి డబ్ల్యు ఓ ఆఫీస్, ఐసిపిఎస్, సఖి, అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ హెల్పర్స్ మహిళా ఉద్యోగిని లకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానోత్సవం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, ఎన్జీవోస్, ట్రాంజెండర్స్ 400 మంది మహిళలకి పైగా హాజరు కావడం జరిగిందిమహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతిభ కనబరుస్తూ, పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఇంటి పనులే కాకుండా బయటి పనులను సైతం నిర్వహిస్తున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ప్రతీ పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని నియమించడం జరిగిందని, 1100 మంది చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులను నియమించామని తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు హార్డ్ వర్క్ చేయాలని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, జడ్జి నాగరాణి మాట్లాడుతూ, మహిళలు వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మహిళలను శాలువా, మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని స్రవంతి, ఐసిడిఎస్ సిబ్బంది, సి.డి.పి.ఓ.లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.





### రాజంపేటలో

# దొంగల బీభత్సం

**రాజంపేట మార్చి 7 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్నం దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానిక మాణిక్య రాజమణ ఇంట్లో, యజమాని లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే, మాణిక్య రాజమణి బుధవారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి కూతురు వద్దకు వెళ్లారు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఆయన బావ మాణిక్య కిరణ్ కుమార్ ఇంటి తలుపులు తెరిచి ఉన్నట్లు సమాచారం అందించడంతో, రాజమణి వెంటనే ఇంటికి చేరుకున్నారు. పరిశీలించగా, తలుపులు తెరిచి ఉండటం, బెడ్రూంలోని బీరువా తాళం పగలగొట్టడం, ఇంటిలోని వస్తువులు చెల్లాచెదురుగా పడివుండటం గమనించారు. దొంగలు ఇంట్లోని బీరువా తాళం పగలగొట్టి అందులో ఉంచిన మూడు తులాల బంగారు నెక్లెస్ (మొత్తం 3 1/2 తులాలు) మరియు 10,000 నగదును అపహరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై పరిశీలన చేపట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనతో రాజంపేట ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. తమ ఆస్తి, భద్రతను కాపాడుకునేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై పుష్పరాజు సూచించారు.



## తప్పని ఎదురుచూపులు

**ఎల్లారెడ్డి మార్చి 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలో ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎర్రటి ఎండలో అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు ఎప్పుడు వస్తాయో తెలియక గంటల తడబడి నిరీక్షించాల్సివలసి ఉంటుంది . సకాలంలో బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో పేదలకు రవాణా సదుపాయం భారంగా మారింది.



## మహిళా పంచాయితీ కార్యదర్శులకు సన్మానం

**నాగిరెడ్డిపేట్ మార్చి 7** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళ పంచాయితీ కార్యదర్శులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వలంబము అవలంభించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఇంద్రసేన్,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రోడ్డు పక్కన చెత్త పాడకేసిన పారిశుధ్యం

**ఎల్లారెడ్డి మార్చి 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి వెళ్లే వద్ద రోడ్డు పక్కనే చెత్త చెదారం వేయడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వెద జల్లు తోంది. పక్కనే ఉన్న పాఠశాలకు కూత వేటు దూరంలో రోడ్డు పక్కనే చెత్త పారబోస్తున్నారు. చెత్త వేయడం వల్ల రోగల బారిన పడతమని భయంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. తమ గ్రామాల్లో జరుగుతున్న శుభకార్యాల ఇస్తరాకులు, ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు పారివేయడంతో పశువులు, మేకలు, వాసన వస్తున్న అన్నమును తిని మృత్యువాత పడుతున్నాయని పలువురు పాడి రైతులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించే ఇక్కడ చెత్త వేయకుండా డంపింగ్ యాడుకు తరలించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

**నాగిరెడ్డిపేట్, మార్చి7(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి,మల్లికార్జున స్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవాలు భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రంగంపెట్ పీఠాధిపతి శ్రీ మాదవనంద సరస్వతి స్వామి అనుగ్రహంతో యంత్ర ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. గత మూడు రోజులుగా పాటు సాగిన ఈ ఉత్సవాలలో భాగంగా వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణాల మధ్య గురువారం రాత్రి జలాధివాసం చేయించిన పెద్దమ్మ తల్లి, మల్లికార్జున స్వామి విగ్రహాలను బయటకు తీశారు. నూతన ఆల యంలో ప్రతిష్టించే పెద్దమ్మ తల్లి, మల్లికార్జున స్వామివిగ్రహాలను జలాలతో,పలు రకాల పుష్పాలతోహా అభిషేకం నిర్వహించారు.శుక్రవారం మాధవనంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో వేదమూర్తులైన బ్రహ్మ ణోత్తముల చేత వేద మంత్రాలను ఉచ్చరించగా యంత్రప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ నిర్వహించి అనంతరం పెద్దమ్మ ఆలయం, మల్లికార్జున స్వామి ఆలయాల






ఎదురుగా గజ స్థంబాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సమిష్టి కృషితో మూడు రోజుల పాటు అందరూ ఆలయం వద్దనే దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### పైడి ఎల్లారెడ్డికి సన్మానం

గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి,మల్లికార్జున స్వామి విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలాలో భాగంగా శుక్రవారం భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామస్థులు పైడి ఎల్లారెడ్డి కి శాలువతో సన్మానించారు.

## టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళల దినోత్సవం





**ఎల్లారెడ్డి మార్చి 7 (ప్రజా జ్యోతి)** టీఎన్జీవోస్ సంఘం ఎల్లారెడ్డి తాలూకా అధ్యక్షులు లచ్చి గారి మహిపాల్ ఆధ్వర్యంలో టీఎన్జీఓల సంఘం తరఫున శుక్రవారం పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్లారెడ్డి తాలూకాలోని మహిళా ఉద్యోగులందరికీ టీఎన్జీవోస్ సంఘం ఎప్పుడూ అండగా ఉంటుందని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని మహిళా ఉద్యోగులందరిని ప్రోత్సహిస్తూ వారికి టీఎన్జీవోస్ సంఘం ఎల్లప్పుడు సహకరిస్తుందని కార్యక్రమానికి విచ్చేసిన మహిళా ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ వారి సంక్షేమానికి టీఎన్జీవోల సంఘం చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి రత్నం, సిడిపిఓ స్వరూప, టీఎన్జీవోస్ కార్యదర్శి శ్రావణ్, కోశాధికారి రవీందర్, ఉపాధ్యక్షులు రాజా గౌడ్, శ్రీకాంత్, జైంట్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, అభినవ్ కుమార్,జాయింట్ సెక్రెటరీ స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, పబ్లిక్ సెక్రెటరీ శంకరయ్య, సభ్యులు ప్రశాంత్ కుమార్, శారద,శరత్,శరత్ చంద్ర ప్రసాద్, రవీందర్, ముఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా ఇంద్రసేన్

**నాగిరెడ్డిపేట్, మార్చి7 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల ప్రత్యేక అధికారిగా విత్తనోత్పత్తి ఏడిఏ ఇంద్రసేన్ నియమితులయ్యారు.దింతో శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు మండల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన రత్నం స్థానంలో ప్రభుత్వం ఇంద్రసేన్ నియమించడంతో భాద్యతలు స్వీకరించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు.



# పల్లె దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య అందించాలి







నాగిరెడ్డిపేట్,మార్చి 7( ప్రజాజ్యోతి): గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె దవఖానాల ద్వారా గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర నాణ్యత ప్రమాణాల అధికారిని రాధిక అన్నారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూరు, బొల్లారం గ్రామాల్లోని పల్లె దవాఖానాలను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య ప్రమాణాలను పాటించాలని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యాధులతో బాధపడే వారికి మానసిక ధైర్యం పెంపొందించాలని పల్లె దవాఖానా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పల్లె దవఖానాలో రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, దవఖానకు వచ్చే రోగుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట జిల్లా ప్రోగ్రాం అధికారి పద్మజ, క్వాలిటీ మేనేజర్ జహీర, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ సృజన్ కుమార్,సిబ్బంది మురళి తదితరులు ఉన్నారు.

## మద్యం మత్తులో మారుతి బ్రీజా కారు డివైడర్‌కు

# ఢీకొని ముగ్గురికి గాయాలు





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చి 7. మాచారెడ్డి మండల కేంద్రం గజ్యా నాయక్ తండా చౌరస్తాలో శుక్రవారం అర్ధరాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా బ్రేజా కారు అతివేగంతో ఒక్కసారిగా డివైడర్ కు ఢీకొడంతో దానిలో ఉన్న ముగ్గురు గాయాలతో బయటపడ్డారు. బ్రేజా కారు వాటిలోవున్న వ్యక్తులు లచ్చపేట గ్రామానికి చెందిన వారిని తెలిసిందే విషయం తెలుసుకున్న మాచారెడ్డి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ ద్వారా హాస్పిటల్ కు తరలించారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# మహిళా దినోత్సవం



ఎల్లారెడ్డి మార్చి 7 (ప్రజా జ్యోతి) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్ శుక్రవారం విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలకు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మహిళలకు తాగునీటి కష్టాలను దూరం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రతి గ్రామ గ్రామాన బోరు మోటర్ వేయించడం జరిగిందని, మహిళ సాధికారత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా ఆశమొల్ల తదితరులున్నారు.



# స్త్రీనిధిలో రాజంపేట మండల సమాఖ్యకు జిల్లా స్థాయి అవార్డు

రాజంపేట మార్చి 7 (ప్రజా జ్యోతి) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల సమాఖ్యకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి లభించింది. జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా మండల సమాఖ్య ప్రతినిధులు ఆర్. సాయిలు, సుతారి లక్ష్మి, చింతల లత, సౌజన్య ఈ పురస్కారాన్ని స్వీకరించారు. స్త్రీనిధి ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వంద శాతం రుణాలు అందించడం, రికవరీను సమర్థవంతంగా నిర్వహించడం, పాడి గేదెలు, పేరటి కోళ్లు, చిన్న స్థాయి వ్యాపారాల ద్వారా రుణాలు ఇచ్చి మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడినందుకు ఈ పురస్కారం అందజేశారు.



## మల్కాపూర్ పాఠశాలలో

# కుర్చీలు వితరణ

ఎల్లారెడ్డి మార్చి -7(ప్రజా జ్యోతి) మండలంలోని మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మల్కాపూర్ వాసి ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సాయిబాబా ఆశమొల్ల పాఠశాలకు కుర్చీల వితరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు తమ వంతు సేవలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాధిక, కాటేపల్లి సాయిలు, చిక్కాల విఠల్, మంగలి మల్లయ్యు, చెర్ల కృష్ణ, గుల మైసయ్యు తదితరులు పాల్గొన్నారు.